జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 25-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 291 పేజీలు: 4 వెల : రూ.7

# పోరుబాట

* ఏడురోడ్ల జంక్షన్ నుంచి డీఈవో కార్యాలయం వరకు ఉపాధ్యాయులు నిరసన ర్యాలీ
* తిరుమల చైతన్యను అదనపు బాధ్యతల నుంచి తొలగించాలని నినాదాలు
* ఉపాధ్యాయుల అక్రమ సస్పెన్షన్లు ఎత్తి వేయాలి
* లేకుంటే దశలవారీ పోరాటానికి ఉపాధ్యాయ జేఏసీ పిలుపు

**శ్రీకాకుళం, మార్చి 25 (వార్త):** జిల్లాలో సంచలనం రేపిన కుప్పిలి మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో జరిగిన వివాదం రాష్ట్రంలో సంచలనం రేకెత్తించింది. ఈ వ్యవహారంలో 14 మంది ఉపాధ్యాయుల సస్పెన్షన్, మరికొందరు ఉపాధ్యాయులపై పోలీసు కేసు నమోదు చేసిన ఘటన తెలిసింది. ఈ నేపథ్యంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు డీఈవో తిరుమల చైతన్య వైఖరిని నిరశిస్తు మంగళవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. డీఈవోను వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఉపాధ్యాయ జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్ష రోజు కుప్పిలి మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో మాస్ కాపీయింగ్ జరుగుతుందన్న తప్పుడు అభిప్రాయంతో శ్రీకాకుళం డీఈవో తిరుమల చైతన్య టీమ్ పెద్ద ఎత్తున దాడి చేస్తే, 391 మంది విద్యార్థులలో 5 గురు విద్యార్థులను చూసి రాస్తున్నారంటు డిబార్ చేశారన్నారు. వారి మాటలకు దాడులకు పొంతన లేదన్నారు. డీఈవోగా ఆ బాధ్యతల నుంచి తప్పించాలి, సస్పెండ్ చేసే ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజానికి విద్యార్థుల వద్ద దొరికాయని చెబుతున్న స్లిప్పులకు వారి జవాబు పత్రాలకు సంబంధమే లేదని ఆయా బాధిత విద్యార్థులు, ఇన్విజిలేటర్లు చెబుతున్నారన్నారు. ఆయన పైశాచికత్వాన్ని సంతృప్తి చేసుకోవడానికి అక్కడకి 2 కిలోమీటర్లు దూరంలో గల కుప్పిలి జడ్.పి. ఉన్నత పాఠశాలపై తన టీమ్ తో దాడి చేయించి, అక్కడికి వారి పాఠశాల విద్యార్థులకు తోడుగా వచ్చిన ఆంగ్ల ఉపాధ్యాయుడు వద్ద 5 ప్రశ్నలు గల రాత ప్రతిని పట్టుకొని, తిరుమల చైతన్య భాషలో అది ఒక కర్మాగారంగా అభివర్ణించారంటు వివిధ ఉపాధ్యాయ సంఘ నేతలు డీఈవో వైఖరిపై తప్పు పట్టారు. ఉపాధ్యాయుల సస్పెన్సన్ ఎత్తివేయడంతో పాటు డీఈవోపై చర్యలు తీసుకునేంతవరకు ఉద్యమాన్ని ఆపేదిలేదన్నారు. డీఈవో డౌన్ డౌన్ గో బ్యాక్ నినాదాలతో హోరెత్తించారు. ఈ ర్యాలీలో వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు ఎస్ కిషోర్ కుమార్, గొంటి గిరిధర్, పొందూరు అప్పారావు, బి. శ్రీరామూర్తి, కృష్ణారావు, రమణ, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయండి

* గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేయాలి
* పండించిన పంటలకు గిట్టు బాటు కల్పించండి
* నగరంలో ఆదివాసీలతో కలిసి సీపీఎం నేతల ర్యాలీ

**శ్రీకాకుళం, మార్చి 25 (వార్త):** జిల్లా పునర్విభజనలో కోల్పోయిన సీతంపేట ఐటీడీఏ స్థానంలో మరో ఐటీడీఏను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. గిరిజనులతో కలిసి సీపీఎం నేతలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. తక్షణమే ఐటీడీఏ ఏర్పాటు చేసి జిల్లాలో గిరిపుత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటు నినాదాలతో హోరెత్తించారు. గిరిజన సమస్యలు పరిష్కారం కోరుతూ చలో కలెక్టరేట్ పిలుపునివ్వడంతో పెద్ద ఎత్తున గిరిజనులు పాల్గొన్నారు. ఐటీడీఏ లేకపోవడంతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. గిరిజన ఉత్పత్తులు కొనుగోలు, ఆదివాసీలను ఆదుకోవాలి, ఐటీడీఏ ఏర్పాటు చేయాలి, జీసీసీ గిరిజనుల నుంచి సరుకు కొనుగోలు చేయాలంటు నినాదాలు చేశారు. జిల్లాలో ఐటీడీఏ ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారో చెప్పాలంటు ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర, సీపీఎం జిల్లా కార్యదర్శి డి గోవిందరావు ప్రశ్నించారు. గిరిజన గ్రామాలను షెడ్యూల్ ఏరియా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న, సంఘ నాయకులు సవర కృష్ణ, సవర సింహాచలం. అప్పలనాయుడు, కృష్ణ, సవర గురునాథ్, సవర ధర్మారావు, మందస మండల మాజీ జడ్పిటిసి సభ్యులు సవర లకియా, బాతుపురం సర్పంచ్ హరీష్, నవ గోడ సర్పంచ్ సబిత, ఋషి, డి.కృష్ణమూర్తి, మోహనరావు, షణ్ముఖరావు, తేజేశ్వరరావు, లక్ష్మీనారాయణ, కె.నాగమణి, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్

* వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి
* కన్నీరుమున్నీరైన కుటుంబీకులు

**శ్రీకాకుళం క్రైం, మార్చి 25 (వార్త):** జిల్లాలో ఇద్దరు వ్యక్తులు విద్యుత్ షాక్ మంగళవారం మృతి చెందారు. ఒకరు మోటారు స్విచ్ వేస్తుండగా, మరొకరు ఇంటి గోడ తడిపేందుకు నిచ్చెన వేయగా అది వైరుకు తగిలి మృత్యువాత పడ్డారు. వివరాల్లోకి వెళితే.. శ్రీకాకుళంలోని దేశెల్ల వీధికి చెందిన ఎం.ఆనందరావు(47) జిల్లా పరిషత్ రోడ్‌లో ఉన్న గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం పర్యవేక్షణ ఇంజనీర్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా మంగళవారం ఉదయం పది గంటల సమయంలో నీటి ట్యాంక్‌ను నింపేందుకు కార్యాలయం ఆవరణలో ఉన్న మోటారు స్విచ్ వేశాడు. ట్యాంక్ నిండిపోవడంతో మోటారు స్విచ్ ఆఫ్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై కుప్పకూలిపోయాడు. తోటి ఉద్యోగులు వెళ్లి చూసేసరికి అచేతనంగా కనిపించాడు. అక్కడి సిబ్బంది 108కి సమాచారం అందించడంతో వారు అక్కడ కు చేరుకుని ఆనందరావును పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న ఆనందరావు కుటుంబ సభ్యులు చేరుకుని



కన్నీరుమున్నీరయ్యారు. ఒకటో పట్టణ ఎస్ఐ ఎం.హరికృష్ణ సంఘటన స్థలానికి చేరు కుని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. అలాగే బూర్జ మండలం చీడివలసకు చెందిన బూరి మణికుమార్ (24) నూత నంగా నిర్మించిన ఇంటి గోడలకు తడిపేందుకు ఇనుప నిచ్చెన్నను వేశారు. అయితే అది కరెంట్ తీగలకు తగలడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ ప్రవల్లిక కేసు నమోదుచేశారు.



## వైభవంగా ఆదిత్యుని కళ్యాణం

**అరసవల్లి, మార్చి25 (వార్త):** ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి వారికి పాల్గుణ బహుళ ఏకాదశి పురస్కరించుకొని మంగళవారం కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి కళ్యాణం చేశారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఆస్తిపన్నులో వడ్డీకి 50 శాతం రాయితీ

**పలాస, మార్చి 25(వార్త):** వన్ టైం సెటిల్మెంట్ లో భాగంగా ఆస్తి పన్ను 50 శాతం రాయితీ ప్రకటించిందని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జారీ చేసిన జి ఎం ఎస్ నెంబర్ . 46, 25.3.2026 అనుసరించి జీవోలో పేర్కొన్నారని మంగళవారం కమిషనర్ తెలిపారు. పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల ప్రజలకు చెల్లించవలసిన బకాయిలు ఉన్న ఎరియర్, ప్రస్తుత ఇంటి పన్నులు ఖాళీ స్థలం ల పన్నులపై ఉన్న వడ్డీపై 50% వడ్డీ రాయితీని ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. దీనిని వన్ టైం సెటిల్మెంట్ గా భావించి ఏక మొత్తంగా ఒకేసారి చెల్లించి 50% వడ్డీ మాఫీ లబ్ధిని పొందవలసిందిగా కోరడమైనది. ఈ సదవకాశం ఈనెల 31 వరకు మాత్రమేనని, ఇంటి పన్నులను, ఖాళీ స్థలం ల పన్నులను వార్డు సచివాలయంల లో, మున్సిపల్ కార్యాలయంలో సెలవు దినములలో కూడా చెల్లించి రసీదు పొందవలెను. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు కూడా ఏర్పాటు చేసి ఆన్లైన్ ద్వారా చెల్లించవలసిన వారు cdma.ap.gov.in వెబ్సైట్లో ఆన్లైన్ పేమెంట్ ఆప్షన్ ద్వారా చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. పలాస-కాశీబుగ్గ పట్టణ ప్రజలందరూ సకాలంలో ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించగలరని మున్సిపల్ కమిషనర్ కోరారు.

# ఉద్దానం పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

**-జీడి, కొబ్బరి బోర్డుల ఏర్పాటుకు ప్రయత్నిస్తా**

**-పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, మార్చి 25(వార్త):** ఉద్దానంలో పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, కూటమి ప్రభుత్వం సహకారంతో కొబ్బరి, జీడి బోర్డులు ఏర్పాటుకు కృషి చేస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. పలాసలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జిల్లా హార్టికల్స్ జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వ ర్యంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పలాస ఎమ్మెల్యే మాట్లాడుతూ జీడి,మామిడి కొబ్బరి పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తన వంతుగా ప్రయత్నాలు చేస్తున్నామని, ఉద్దానంలోని రైతుల కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. కాలం మారుతుడంతో కొత్త కొత్త తెగుళ్లు వస్తున్నాయని, పంటల్లో వచ్చే అనుమానాలు నివృత్తి చేసుకునేందుకు జిల్లాస్థాయి ఉద్యానం శాఖ ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని అన్నారు. రైతులంతా కొత్త కొత్త మెళుకువలు నేర్చుకుని కొత్త వంగడాలు ఏర్పాటు చేయాలని కోరారు. సదస్సుకు హాజరైన రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని, అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని కోరారు. ఉద్దానంలో పుట్టిన బిడ్డగా జీడి, మామిడి, కొబ్బరి రైతుల కోసం గిట్టుబాటు ధర కల్పిస్తారని ఆమె చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు అచ్చం నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి సహకారంతో గిట్టబాటు ధర కల్పిస్తామని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ శాఖ అధికారి ఆర్ వి వరప్రసాదరావు, బాపట్లకు చెందిన శాస్త్రవేత్తలు డాక్టర్ కే ఉమామహేశ్వరరావు, డాక్టర్ జి స్రవంతి, డాక్టర్ వి హరికుమార్, డాక్టర్ ఎస్ అనూష, టి రాజ్యలక్ష్మి, సునీత రైతులు పాల్గొన్నారు.



## చేప పిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే

**హిరమండలం, మార్చి 25(వార్త):** హిరమండలం వంశధార రిజర్వాయర్ లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (%పీఎంఎంఎస్‌వై%) ద్వారా జిల్లాలోని నీటి వనరుల క్రింద 4.856 లక్షల ఫింగర్లింగ్ (80-100 %మిమీ%) సైజు చేప పిల్లలు విడుదల చేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ మామిడి గోవిందరావు గారు.అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈ చేప పిల్లలు విడుదల ద్వారా మత్స్యకారుల కుటుంబాలకు చేపల వేట ద్వారా జీవనోపాధి పొందుతారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డి.డి ఫిషరీస్ పి. శ్రీనివాసరావు,ఎ.డి వై. సత్యనారాయణ,యఫ్.డి.ఓ యస్. ముసలినాయుడు మండల అధికారులు,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపుల నుంచి రక్షణకే పోక్సో

**ఒకటవ అదనపు**

**జిల్లా సెషన్స్ న్యాయమూర్తి పి.భాస్కరరావు**




**శ్రీకాకుళం, మార్చి 25(వార్త):** చిన్నారులను తప్పు త్రోవ పట్టించి మనతో నటిస్తూ శ్రేయోభిలాషులుగా బంధువులుగా పరిచయస్తులుగా సన్నిహితులుగా ఉంటూ దుర్మార్గానికి చెడు చేష్టలకి దారి తీస్తున్నారని ఒకటవ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి పి భాస్కరరావు తెలిపారు. స్థానిక శాంతినగర్ కాలనీ 4వ లైన్ లో గల ట్రైబల్ హాస్టల్ నందు పిల్లలపై లైంగిక వేధింపుల చట్టంపై న్యాయ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ప్రస్తుత సమాజంలో పిల్లల పట్ల అనేక నేరాలు జరుగుతున్నాయి కొందరు అశ్లీల ప్రయోజనాల కోసం పిల్లలను ఉపయోగించడం మరియు పిల్లలకి అశ్లీల విషయాలను చూపడం వంటివి చేసి వారిని లోబరుచుకొని సెక్స్ కి బానిసలుగా చేయడం చేస్తున్నారు వీటివలన వారు సాధించాల్సిన ఉన్నత శిఖరాలను కోల్పోతున్నారని తెలిపారు. పిల్లలకు సంబంధించిన అస్లీల చిత్రాలను చూసిన దగ్గర ఉంచుకున్న ఇంకొకరికి పంపించిన ఇటువంటి చిత్రాలు వారి వద్దనే ఉంచుకున్న పోక్సో చట్టం కింద వస్తుందని తెలిపారు. ఇటువంటి వారికి కఠిన శిక్షలు ఉన్నాయని వీటి జోలికి వెళ్లకుండా ఉండాలని సూచన ఇచ్చారు. కార్యక్రమంలో జి.ఇందిరా ప్రసాద్, ఏ రాజారావు, ఆర్ అప్పలస్వామి, జి కృష్ణమూర్తి, బీసీ, ఎస్సి హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ పరీక్షలు ప్రశాంతం



**శ్రీకాకుళం, మార్చి 25(వార్త):** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) మూడు విభాగాల పోస్టులకు సంబంధించిన నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆధారిత పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు ఎచ్చెర్ల శివాని ఇంజనీరింగ్ కాలేజీ పరీక్షా కేంద్రం వద్ద భద్రత, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా, రవాణా సౌకర్యాలు, పరీక్షలు జరుగుతున్న తీరు తెన్నులను మంగళవారం పరిశీలించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌లో అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్, విశ్లేషకుడు గ్రేడ్-2, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులకు శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఎచ్చెర్లలో జరిగిన పరీక్షకు ఉదయం సెషన్‌లో 100 మంది విద్యార్థులకు గాను 50 మంది గైర్హాజరయ్యారు. సాయంత్రం సెషన్‌లో 68 మంది విద్యార్థులకు గాను 41 మంది గైర్హాజరయ్యారు. శ్రీ శివాని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, చిలకపాలెంలో జరిగిన పరీక్షకు ఉదయం సెషన్‌లో 124 మంది విద్యార్థులకు గాను 56 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌లో 69 మంది విద్యార్థులకు గాను 31 మంది గైర్హాజరయ్యారు. కోర్ టెక్నాలజీ నరసన్నపేటలో జరిగిన పరీక్షకు 319 మంది విద్యార్థులకు గాను 171 మంది గైర్హాజరయ్యారు.

# శక్తి యాప్‌పై విస్తృతంగా అవగాహన



**శ్రీకాకుళం, మార్చి 25(వార్త):** శక్తి యాప్ తో మహిళలు, విద్యార్థులకు రక్షణ భద్రత ఉంటుందని కావున ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ కావాలని శక్తి బృందాలు మహిళలు విద్యార్థులకు తెలియజేశారు. జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం శక్తి యాప్ ఆవశ్యకత,ప్రాధాన్యత గురించి జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాల, కళాశాల విద్యార్థులకు శక్తి బృందాలు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. శ్రీకాకుళం, టెక్కలి , కాశీబుగ్గ పట్టణ పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళలు భద్రత రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాల లను శక్తి బృందాలు సందర్శించి శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత శక్తి యాప్ ద్వారా అందించే సేవలు ఇతర ఇతర వివరాలు గురించి విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శక్తి యాప్ టీముల యొక్క సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థులకు శక్తి యాప్ యొక్క ప్రయోజనాలు సేవలు వివరించి మహిళలు విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి అప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని ,మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ ఒక అయుధంగా పనిచేస్తుంది అన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ విద్యార్థులు తమ ఫోన్లో డౌన్లోడ్, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. పలువురు విద్యార్థినిలకు ఆత్మ రక్షణపై అవగాహన కల్పించి, మార్కెట్ ప్రదేశాలు, బస్ కాంప్లెక్స్ వద్ద మహిళా ప్రయాణికులకు శక్తి యాప్ డౌన్లోడ్ చేసి ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నారు.

## నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా

**శ్రీకాకుళం, మార్చి 25(వార్త):** పేకాట, కోడి పందేలు నిర్వహణ, బహిరంగ మద్యం, గంజాయి వినియోగం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టేందుకు శ్రీకాకుళం గ్రామీణ శివారు ప్రాంతాల్లో పై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా కొనసాగుతుంది. ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తండేవలస, సిద్ది పేట, పాత్రని వలస, జాతీయ రహదారి మార్గాన ఇరువైపుల తో పాటు పలు గ్రామీణ ప్రదేశాలలోతో ఆయా పరిసర ప్రదేశాలలో పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం,గంజాయి వినియోగం,పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ,ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్ ఇతర నేరాలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి వినియోగించిన, పేకాట, ఈవ్ టీజింగ్ తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కు పాల్పడినవారు పట్టుబడినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. శ్రీకాకుళం, కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో డ్రోన్ కెమెరాల నిఘా నీడలో ఉందనీ నిర్మాణష్యమైన ప్రదేశాల్లో అసాంఘిక,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఏపీఎంఎఫ్ జిల్లా అడహక్ కమిటీ నియామకం

**శ్రీకాకుళం, మార్చి 25 (వార్త):** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ అడహక్ కమిటీ శ్రీకాకుళం జిల్లా శాఖను ప్రకటించినట్లు ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి ప్రకటించారు. త్వరలో జిల్లా మహాసభలను నిర్వహించి జిల్లా కార్యవర్గం ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డితో పాటు..ఏపీఎంఎఫ్ నాయకులు డా.డోల అప్పన్న తెలిపారు. అడహక్ కమిటీగా కన్వీనర్ చింతపల్లి నాగభూషణరావు, కో కన్వీనర్లుగా డా.తిత్తి ప్రవీణ్ కుమార్, టెంక శ్రీను, ఆకుల మాధవ్, రాము, బొడ్డేపల్లి రాజేష్‌ను నియమించారు.





* పోలవరంలో ఘనంగా పోలమ్మ తల్లి ఉత్సవం
* మొక్కుబడులు చెల్లించుకున్న భక్తజనం
* గ్రామంలో సిరిమానును తిప్పిన భక్తులు
* ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



# అంబరాన సిరిమాను సంబరం

**టెక్కలి మార్చి 25 (వార్త):** మండలంలో పోలవరం గ్రామంలో తొమ్మిదేళ్లకోసారి నిర్వహించే పాసిపోలమ్మ సినిమానోత్సవం ఈ ఏడాది గత నాలుగు రోజులుగా కనులు పండువగా సాగింది. ఈ వేడుకల్లో కీలక ఘట్టమైన సినిమానోత్సవం రోజున భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరి అమ్మను దర్శించుకున్నారు. సినిమాను గ్రామ ఆరాధ్య దైవంగా భావించి ప్రత్యేక సాంప్రదాయంతో భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు పూజలు నిర్వహించారు. దేశ విదేశాల్లో ఉన్న గ్రామస్తులు ఈ సిరిమానోత్సవానికి హాజరవడం ప్రత్యేకత. మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో సిరి మానును ఊరేగింపుగా ఘటాలతో పెద్ద ఎత్తున తిరుగాడిన ప్రాంతమంతా కోలాహలంగా మారింది. విద్యుత్‌తో చేసిన అలంకరణతో పోలవరం మెరిసిపోయింది. పలు వీధుల్లో ఏర్పాటు చేసిన పురాతన సంప్రదాయ పద్ధతులు ప్రతిబింబించే విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన కోలాటం చూపురలను ఆకట్టుకుంది. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పలువురు రాజకీయ నాయకులు సిరి మానోత్సవాన్ని తిలకించారు. నాయుడు ఆధ్వర్యంలో పాసిపోలమ్మ తల్లి ఉత్సవ కమిటీ నేతృత్వంలో అత్యంత వైభవంగా ఉత్సవాలు ముగిశాయి.



## వైభవంగా నూకాలమ్మవారి తిరువీధి మహోత్సవం

● అమ్మవారికి ముర్రాటల సమర్పణ ● వందలాదిగా పాల్గొన్న భక్తులు





**శ్రీకాకుళం అర్బన్, మార్చి25 (వార్త):** ప్రతియేటా నిర్వహిస్తోన్న దీక్షలో భాగంగా స్థానిక పెద్దరెల్లివీధివాసులు నూకాలమ్మవారి తిరు వీధి మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. గత ఇరవయ్యేళ్ల కిందట అరుగుల తిరుమలరావు గురుస్వామి ఈ నూకాలమ్మవారి దీక్షను ప్రారంభించారు. అప్పటినుంచి ప్రతియేటా పలువురు శిష్యులతో తిరువీధి మహోత్సవాన్ని వైభవంగా కొనసాగిస్తూ వస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా విశాఖపట్టణం వాస్తవ్యులు జలగడుగుల శ్యాం, అర్జి బుచ్చిరాజు, వారి శిష్య బృందంతో పాల్గొని నూకాలమ్మవారి శూలాయుధ పూజను ఘనంగా చేపట్టారు. స్థానిక పెద్దరెల్లివీధి వద్ద ప్రారంభమైన ఈ తిరువీధి మహోత్సవం జడ్పీ రోడ్డులోని నూకాలమ్మ ఆలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నూకాలమ్మ ఆలయం వద్ద అగ్నిగుండం తొక్కారు. అర్జి గణేష్ గురుస్వామి సారథ్యంలో జరి గిన ఈ తిరువీధి కార్యక్రమంలో అరుగుల తారక గురుస్వామి, అరుగుల గణేష్ గురుస్వామి, శశి గురుస్వామితోపా టు పెద్దఎత్తున దీక్షాపరులు, పెద్దరెల్లివీధి పెద్దలు, మహిళలు, యువతీ, యువకు లు పాల్గొన్నారు.

## గంజాయి కేసు నిందితుల అరెస్ట్

**ఆమదాలవలస, మార్చి 25(వార్త):** గత ఏడాది అక్టోబర్ 27న ఆమదాలవలస పట్టణం పెద్ద చెరువు సమీపంలోని కండ్రిపేట స్మశాన వాటిక వద్ద గంజాయి విక్రయిస్తున్నారని సమాచారం మేరకు అప్పటి ఎస్సై వెంకటేష్ సిబ్బందితో వెళ్లి దాడి నిర్వహించగా నలుగురు వ్యక్తులు పోలీసులకు పట్టుబడుగా వారి వద్ద నుండి 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు అప్పట్లో తప్పించి కున్న విషయం తెలిసిందే. పట్టుబడిన గంజాయి, నలుగురు నిందితులను అదుపులోకి తీసు కొని ఏడుగురుపై కేసు నమోదు చేశారు. నిందితులను పోలీసులు అప్పట్లో కోర్టుకు తరలించారు. మిగతా నిందితులు కోసం పోలీసులు గాలించారు. ముగ్గురు నిందితులును, స్థానిక ఎస్సై సనపల బాలరాజు పట్టుకున్నారు.. శ్రీకాకుళం నానుబాలు వీధికి చెందిన టి. సాయి, దమ్ముల వీధికి చెందిన ఎం రాంబాబు, మెట్టెక్కివలస వాంభే కాలనీకి చెందిన పి. చిన్నారావులను గుర్తించి మంగళవారం అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్టు ఎస్సై బాలరాజు తెలిపారు.

## బాలల హక్కుల ఉపాధ్యక్షుడుగా 'చింతాడ'

**ఆమదాలవలస, మార్చి 25(వార్త):** బాలల హక్కుల పరిరక్షణ వేదిక (సిఆర్‌పిఎఫ్) జిల్లా ఉపాధ్యక్షునిగా ఆమదాల వలస మండలం బొబ్బిలి పేటకి చెందిన చింతాడ అప్పారావు నియమితుల య్యారు. ఇటీవల శ్రీకాకుళం రెవిన్యూ భవనంలో జరిగిన కార్యక్ర మంలో రాష్ట్ర కన్వీనర్ గురుగుబెల్లి దామోదరావు చేతుల మీదగా నియామక పత్రం అందుకున్నట్లు అప్పారావు మంగళవారం తెలిపారు.



కనబడుట లేదు
బల్లంకి అప్పలనర్సమ్మ w/o late ముత్యాలు
అక్కయ్య పాలెం, వైజాగ్
ఈ ఫోటో లో కనిపిస్తున్న ఆవిడా తేదీ 20-03-2025 నుండి కనిపించడం లేదు, హ్యాండీ కాప్డ్ (కుంటు కుంటు నడుస్తుంది,మతి స్థిమితం లేదు), ఆచూకీ తెలిపిన వారికి తగు పరితోసికం ఇవ్వబడును.
9848077964, 9949462605,
8919475806 6281850735

## ముగిసిన పైడితల్లి అమ్మవారి జాతర



**పొందూరు, మార్చి 25 (వార్త):** పొందూరు పైడితల్లి అమ్మవారి 40వ జాతర మహోత్సవం మూడో రోజు మంగళవారం పెద్ద ఎత్తున భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు. ఉదయం అమ్మవారి ఆవాహన కార్యక్రమం, రుద్రాభిషేకం, సహస్రనామాలతో కుంకుమార్చన జరిపారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ కూన ప్రమీల తదితరులు పాల్గొన్నారు. విశాఖపట్నం, విజయ నగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన భక్తులు వేలాదిమంది అమ్మవారిని దర్శించుకు నేందుకు తరలి వచ్చారు. మొక్కుబడులు చెల్లించుకున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## డ్రైనేజ్ వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ

**శ్రీకాకుళం, మార్చి 25(వార్త):** పారిశుధ్యం మెరుగుపరిచేందుకు డ్రైనేజ్ వ్యవస్థ ఎంతో కీలకమని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నామని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం ఏ కాలనీ లో డ్రైనేజ్ కాలువలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పారిశుధ్యం పై పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని, డ్రైనేజీ వ్యవస్థను ను ఆధునికరణ చేసేందుకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సచివాలయం సిబ్బంది వార్డు ఇంచార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.





## రెంటికోట పీహెచ్‌సీకి ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ వితరణ

**పలాస, మార్చి 25(వార్త):** రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు గ్లో సంస్థ సౌజన్యంతో ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ వైద్యాధికారి మౌనికకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గౌతుశిరీష మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ఆక్సిజన్ కోసం చాలామంది గ్రామీణ ప్రాంతంలో ఇబ్బంది పడే వారిని ప్రభుత్వం అందించే వైద్య సేవలు, ఇతర జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా వచ్చే సేవలను ప్రజలు నేరుగా ఉపయోగించుకోవాలని అన్నారు. మాతృ, శిశు మరణాలు తగ్గించి మెరుగైన సమాజం కోసం వైద్య సిబ్బంది, ప్రజలు భాగస్వామ్యంతో పనిచేయాలని కోరారు. రెంటి కోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు అవసరమగు అదనపు మందుల గది, సమావేశపు గది ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విఠల్, కుత్తుం లక్ష్మణ రావు, దువ్వాడ సంతోష్ నాయుడు, వైద్యాధికారులు టి సునీల్ కుమార్, మౌనిక, ఫార్మసీ ఆఫీసర్ బోనెల గోపాల్, సూపర్వైజర్ రిషికేశ్వరరావు, సత్యవతి,ఆదిమ్మ, విమలాదేవి, ఈశ్వరమ్మ, మేరీ బాయ్, కామేశ్వరరావు, సుదర్శన్,ఎక్స్ ఎంపిటిసి మోహన్ రావు, డొక్కరి సత్యనారాయణ, భగీరథి, ప్రజా ప్రతినిధులు,వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిట్టిబాబు సేవలు ఎనలేనివి : మామిడి



**హిరమండలం, మార్చి 25(వార్త):** హిరమండల మండలం మాజి ఎం.పి.పి గవర చిట్టిబాబు మంగళవారం గుండెపోటుతో మృతి చెందారని తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు గారు కార్యకర్తలతో కలిసి ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి సంతాపం తెలియజేశారు. అనంతరం 10 నిముషాలు పాటు మౌనం పాటించారు.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఆయన చేసిన సేవలు మర్చిపోలేనివని కొనియాడారు. ఈ సంతాప సభలో ఐదు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఈకేవైసీ లేకుంటే రేషన్ బియ్యం కట్

**పలాస, మార్చి 25(వార్త):** ప్రభుత్వం రేషన్ తీసునే లబ్ధిదారులు ఈనెల 31 పీకే వైస్ చేసుకోకపోతే రేషన్ తీసుకోవడం ఇబ్బందిగా ఉంటుంది అని వజ్రపుకొత్తూ రు మండలం డిప్యూటీ తహసిల్దార్ మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరు ఈకే.వైస్ చేయించుకోవాలని స్పష్టం చేశారు. కార్డు హెూల్డర్ లో ఎవరైతే ఈ కేవైసీ చేయించుకోలేదో వారందరూ వివరాలు ఆయా డీలర్కు పంపించడం జరిగింది తెలిపారు. ఈ నెల 31 లోగా ఆయా డీలర్లు రేషన్ కార్డులో ఉన్న వారికి సంబంధించి వివరాలు తెలుసుకొని ఎవరైతే చేయించుకోలేదు వారందరికీ డీలర్లు చేయించినట్టు చూడాలని డిప్యూటీ తహసల్దార్ మురళీకృష్ణ ఆదేశించారు. ఈ సమావేశంలో డీలర్ల సంఘం సభ్యులు తవిటయ్య, కోనేరు.కామేశ్వరరావు, గోవిందు, గౌరీ తదితరులు పాల్గొన్నారు.



## వార్డుల్లో ఆక్రమణలను పరిశీలించిన కమిషనర్



**పలాస, మార్చి 25(వార్త):** వార్డుల్లో ఆక్రమణలు పరిశీలించి, పలుప్రాంతాల్లో క్లీనింగ్ ను తనిఖీల్లో భాగంగా సుడిగాలి పర్యటన పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు పరిశీలించారు. మంగళవారం రోజువారి తనిఖీల్లో భాగంగా పర్యటనలో భాగంగా వివిధ వార్డులలో పర్యటించి, ఆక్రమణలను తనిఖీ చేశారు. కాశీబుగ్గ 9వ వార్డులో రోడ్ స్వీపింగ్ ప్రక్రియను పరిశీలించి, 17 వ వార్డు సాయికాలనీ లో రోడ్ లు స్వీపింగ్, కాశీబుగ్గ ఓల్డ్ బస్ స్టాండ్ లో గార్బేజ్ ను క్లియర్ చేయించారు. కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ లో మేజర్ కాల్వ పనులు పరిశీలించారు. పాత జాతీయ రోడ్డు లో విజయ నారాయణ హాస్పిటల్ ఎదురుగా వాటర్ సప్లై పైపులైన్ లీకేజ్ పై ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇస్తూ మరమ్మతులు మరమ్మతులు చేయాలని చెప్పారు. 15 వ వార్డు తిలక్ నగర్ సత్యసాయి బాబా మందిరం దగ్గరలో కాలువ వివాదాన్ని క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిష్కరించారు. కాశీబుగ్గ పాత బస్టాండ్ రోడ్ లో గల అన్న క్యాంటీన్ రోజువారి తనిఖీల్లో భాగంగా మంగళవారం బ్రేక్ ఫాస్ట్ టైం లో తనిచేసి, క్యాంటీన్ నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నదని వెల్లడించారు. తదుపరి 3వ సచివాలయం పరిధిలో గల నీలాపురం కాలనీ రిట్టపాడు జంక్షన్ వద్ద ఆక్రమణ జరిగినట్లుగా వచ్చిన కంప్లైంట్ పై స్థానికంగా స్థల పరిశీలన చేసి టౌన్ సర్వేయర్, వీఆర్‌వోను పిలిపించి సర్వే చేసి రిపోర్టును అందజేయవలసిందిగా ఆదేశించారు. మరియు అదే మూడవ సచివాలయం పరిధిలో లేఅవుట్ ఎప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న నౌపడా వెంకటరావు లేఅవుట్ ను స్థల పరిశీలన చేయడం అయినది. ఈ కార్యక్రమంలో సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి సోమనాథ్, శానిటేషన్ సూపర్వైజర్లు సత్య, తేజ, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అపరిశుభ్ర ఆహారం విక్రయిస్తే కఠిన చర్యలు

**-ఐస్ కలిపే పండ్ల రసాలను సేవించరాదు**

**-ఫుడ్ కంట్రోల్ అధికారి కె. వెంకటరత్నం**





**శ్రీకాకుళం, మార్చి 25(వార్త):** అపరిశుభ్రంగా ఉన్న ఆహారాన్ని ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ కంట్రోల్ అధికారి కె. వెంకటరత్నం వెల్లడించారు. ఇలిసిపురం మెయిన్ రోడ్డులో గల హెూటల్ అయ్యప్ప ఫుడ్ ఎక్స్ ప్రెస్ ను గురువారం సందర్శించారు. చికెన్, ఇతర నానన్ వెజ్, విజిటేరియన్స్ లో రంగులు కలిపిన, చైనా సాల్ట్ వినియోగించిన, అపరిశుభ్ర ప్రదేశంలో ఆహార పదార్థాలు ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నాణ్యమైన ఆహారాన్ని విక్రయించాలన్నారు. పండ్ల రసాలలో అపరిశుభ్రంగా ఉన్న ఐస్ ను వినియోగించరాదన్నారు. ఐస్ కలిపే పండ్ల రసాలను ప్రజలు సేవించకూడదని కోరారు. ఈ సందర్శనలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ అధికారి కె.లక్ష్మి పాల్గొన్నారు.

## చదువొక్కటే నిజమైన ఆయుధం

**-ఎమ్మెల్యే గౌతు శిరీష**

**-బ్రాహ్మణతర్లా హైస్కూల్లో ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం**

**పలాస, మార్చి 25(వార్త):** చదువొక్కటే నిజమైన ఆయుధమని అది మన దగ్గర ఉంటే ఏదైనా సాధించవచ్చుని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మంగళవారం పలాస మండలంలోని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆర్ఓ ప్లాంట్ ప్రారంబోత్సవం చేశారు. సుమారు అరవై వేలతో పూణే కి చెందిన వైఫోర్డి ఫౌండేషన్, హిందూస్తాన్ కొకోకోలా బేవరేజెస్ సంస్థ, గ్లో ఆధ్వర్యంలో సంయుక్తంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ఎమ్మెల్యే శిరీష ప్రారంభించి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనం ఏ విత్తనం వేస్తే అదే మొలక బయటకు వస్తుందని, అందుకే మంచి బాటలో అడుగులు వెయ్యాలని, డ్రగ్స్ వంటి వ్యసనాలకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్మి పాఠశాలకు పంపిస్తున్నారని అదే నమ్మకంతో భాధ్యతగా చదవాలని కోరారు. చదువొక్కటే నిజమైన ఆయుధమని అది మన దగ్గర ఉంటే ఏదైనా సాధించవచ్చుని, ఇదే పాఠశాల వేదిక పైకి వచ్చి నేను ఇది సాధించానని గర్వంగా చెప్పుకొని తరువాతి తరాలకు మార్గదర్శిగా నిలవాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ని పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాథనోపాధ్యాయులు ఎస్వీ. రమణారావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఆర్. బాలశంకరం, అగ్నికుల క్షత్రియ బోర్డు డైరెక్టర్ కుతుం లక్ష్మణ్, పీరుకట్ల విఠల్, దువ్వాడ సంతోష్ రామ్ నాయుడు, దువ్వాడ శ్రీహర్ష, ఎస్. మురళి కృష్ణ, వి. తారకేశ్వర రావు, ఆర్.సుధాకర్, ఎ.వెంకటరావు, బి.ఆనంద్, వై. వెంకటరావు, కూటమి సభ్యులు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిధుల దుర్వినియోగం ఆరోపణలు..మాజీ ఈవోపీఆర్‌డీకి ఊరట

**ఎచ్చెర్ల, మార్చి 25(వార్త):** బొంతలకోడూరు గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం ఆరోపణలకు సంబంధించి మాజీ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (పిఆర్ %డ% ఆర్డీ) కె. ధర్మారావుకు ఊరటనిచ్చింది. పంచాయతీరాజ్ కమిషనర్ విధించిన మూడు వార్షిక గ్రేడ్ ఇంక్రిమెంట్ల నిలుపుదల శిక్షను ప్రభుత్వం రద్దు చేసింది. ధర్మారావు దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో ధర్మారావుపై గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం ఆరోపణలపై క్రమశిక్షణా చర్యలు ప్రారంభించబడ్డాయి. విచారణలో ఆయనపై వచ్చిన అభియోగాలు రుజువు కావడంతో పంచాయతీరాజ్ కమిషనర్ ఆయనకు మూడు వార్షిక గ్రేడ్ ఇంక్రిమెంట్లు నిలిపివేశారు. అయితే, ప్రభుత్వం ఇప్పుడు ఆయనకు ఊరటనిస్తూ, శిక్షను రద్దు చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్‌కు ప్రభుత్వం మంగళవారం తగిన ఆదేశాలు జారీ చేసింది.

# పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

**-మురుగులో నివగాం గ్రామ వీధులు**

**-పట్టించుకోని పంచాయతీ అధికారులు..**

**- ఫిర్యాదు చేస్తే తిట్ల పురాణం**

**-దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు**

**కొత్తూరు, మార్చి 25(వార్త):** పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. నిత్యం వీధులను పరిశుభ్రం చేయాల్సిన పారిశుధ్య సిబ్బంది, పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో పల్లెలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. కొత్తూరు మండలంలోని నివగాం గ్రామ పంచాయితీలో పంచాయతీ కార్యవర్గం పూర్తిగా నిద్రలో ఉన్నారనడంలో ఎలాంటి సందేహము లేదు. ఎందుకంటే ఆ గ్రామంలో ఇటీవల జరిగిన జామియాత్ర సందర్భంగా ఆ గుడి ఆనుకుని ఉన్న మురికి కాలువ పూర్తిగా వ్యర్థలతో నిండిపోవడం జరిగినది.ఇటీవల కురిసిన వర్షానికి ఆ కాలువలో మురికి నీరు ఆ వీది రోడ్డుపై నుంచి ప్రవహించడంతో ఈ యొక్క మురికి కాలువ కి ఆనుకుని ఉన్నటువంటి నివాస ప్రజలు ఆ కాలువ నుంచి వచ్చే దుర్వాసనకు చాలా ఇబ్బందులు పడుతున్నారు.అక్కడే మెడికల్ హెల్త్ సెంటర్ ఉండటం వలన అక్కడికి వచ్చే రోగులు కూడా ఈ కాలువ నుంచి వచ్చిన దుర్వాదనకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ దుర్వాసనను భరించలేక కొందరు ఈ గ్రామ యువకులు ఈ యొక్క మురికి కాలువాలను శుభ్రం చేయాలి అని స్థానిక పంచాయతీ సెక్రెయిటర్ కి ఫిర్యాదు చేయగా ఆ అధికారిని మాత్రం ఈ యువకులు ఇచ్చే ఫిర్యాదును పరిశీలించకపొగ ఈ గ్రామ యువకులపై దుర్భాశలాడుతూ మాట్లాడటం జరగడంతో ఏమి చేయాలో తెలియక కొత్తూరు మండల అధికారి కి గ్రామ ప్రజల ద్వారా సంతకాల సేకరణ చేసి ఆ యొక్క మురికి కాలువను శుభ్రం చేయాలని విన్నవించుకున్నారు.





## డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీకాకుళం, మార్చి 25(వార్త):** పౌరసరఫరాల శాఖ ఆదీనంలో నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ విభాగమునందు ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు ఖాళీగా ఉన్నందున శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసించియున్న ఆశక్తి గల నిరుద్యోగ అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుదారుడు కనీస విద్యార్హత డిగ్రీ పాస్ అయి ఉండి కంప్యూటర్ పరిజ్ఞానము కలిగి ఉండి కంప్యూటర్ విద్యనందు ఏదైనా విద్యార్హత పొంది ఉండవలెను . ఇంజనీరింగు విద్యార్హతలు కలిగి ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును . ధరఖాస్తు ఫారములు జిల్లా పౌరసరఫారాల అధికారి , శ్రీకాకుళం వారి కార్యాలయము వద్ద తే.27.03.2025 ది. నుండి పొందవచ్చును . పూరించిన ధరఖాస్తును జిల్లా పౌరసరఫారాల అధికారి వారి కార్యాలయం నందు వచ్చే 2లోగా సమర్పించవలెను. గడువు తేది లో వచ్చిన దరఖాస్తులను పరిశీలన తరువాత అర్హులైన అభ్యర్థులకు వచ్చే నెల 6న కౌన్సిలింగ్ నిర్వహించి కౌన్సిలింగ్ నందు అర్హత పొందిన ఒక అభ్యర్థిని డేటా ఎంట్రీ ఆపరేటరుగా ఎంపిక చేయడం జరుగుతుంది. ధరఖాస్తుతో పాటు అభ్యర్ధి ఫోటో , విద్యార్హత జిరాక్ష్ కాపీలు , నివాస ధృవపత్రం , పదవతరగతి పాస్ ధృవపత్రం పుట్టిన తేది ధృవీకరణ కొరకు సమర్పించవలెను. ధరఖాస్తు చేయు అభ్యర్థికి ఈ ప్రకటన చేయు తేది నాటికి 18 సం.నుండి 30 సంవత్సరములలోపు వయస్సు కలిగి ఉండవలెను. అంగవైకల్యము కలిగిఉన్నవారు ధరఖాస్తు చేయుటకు అనర్హులు . డేటా ఎంట్రీ ఆపరేటర్ గా ఎంపిక అయిన అభ్యర్థి ప్రతీ రోజు శ్రీకాకుళం పట్టణం మార్కెట్ నందు గల మూడు కిరాణ షాపు లలో 22 రకముల నిత్యావసర వస్తువుల యొక్క టోకు, చిల్లర ధరలను మరియు 16 రకముల నిత్యావసర వస్తువుల చిల్లర ధరలను సేకరించి సదరు ధరల వివరములు ప్రతీ రోజు మెయిల్ ద్వారా భారత ప్రభుత్వము వారి వెబ్ సైట్ కు మరియు పౌరసరఫారాల కమీషనరూ వారి వెబ్ సైట్ కు పంపుతూ జాయింట్ కలెక్టర్ వారికి ఒక కాపీ సమర్పించవలెను. డేటా ఎంట్రి ఆపరేటర్ గా ఎంపిక అయిన అభ్యర్థికి నిభంధనలు మేరకు నెలకు రూ. 24,000/- పారితోషికం మరియు రూ. 500/- నెట్ చార్జీలు చెల్లింపబడును. అభ్యర్థి ఎంపిక వారి విద్యార్హతలు, నివాస స్థలము ప్రాధాన్యతలు వయస్సు పరిగణలోనికి తీసుకొని జరుపబడును.

అభ్యర్థి ఎంపిక విషయమై జిల్లా జాయింట్ కలెక్టర్ , శ్రీకాకుళం వారిదే తుది నిర్ణయం ఎంపిక తరువాత ఎటువంటి ఆక్షేపణలుగాని, ఫిర్యదులుగాని అనుమతింపబడవు.

## పలాస మంచినీటి కష్టాలు తీరనున్నాయి

**- ఎమ్మెల్యే శిరీష**

**పలాస, మార్చి 25(వార్త):** మంచినీటి కష్టాలు త్వరలో ప్రారంభించబోయే ఉద్దానం ప్రాజెక్ట్ ఇంటర్ కనెక్షన్ దా తొలగిపోతాయని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మంగళవారం పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు తో కలిసి పరిశీలించారు. ప్రతిపాదిత ఉద్దానం ప్రాజెక్టు నుండి త్వరలో ప్రారంభించబోయే మంచినీటి సరఫరా ప్రాజెక్టు పనుల నేపథ్యంలో పలాస నియోజవర్గం శాసనసభ్యురాలు, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆశరాణి తో కలసి రామకృష్ణాపురం వద్ద గల వాటర్ సప్లై ఇంటర్ కనెక్షన్ జాయింట్ ను, కాశీబుగ్గ అక్కుపల్లి రోడ్డు జంక్షన్ వద్ద గల జాయింట్ ను సంయుక్తంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పలాస పురపాలక సంఘం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కనకరాజు, అసిస్టెంట్ ఇంజనీర్ కిరణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## శాసనాం గ్రామ తాగునీటి కష్టాలు తీర్చండి



**పలాస, మార్చి 25(వార్త):** పలాస మండలం శాసనం గ్రామం మహిళలు మంచినీటి సమస్య పై పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను మంగళవారం టిడిపి కార్యాలయంలో కలిశారు. అటు మున్సిపాలిటీ, ఇటు మండలం కి చెందక పోవడంతో మంచి నీటి సరఫరా కు ఇబ్బందులు ఉన్నాయని, గ్రామాన్ని ఎటువైపు కలపాలి అనేది గ్రామస్తులు అంత కలిసి నిర్ణయం తిసికోవాలని ఎమ్మెల్యే తెలిపారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందిస్తూ అనంతరం సంబంధిత అధికారులుతో మాట్లాడి వెంటనే మంచినీటి ఇబ్బంది లేకుండా వాటర్ ట్యాంక్ లతో సరఫరా చేయాలని ఆదేశించారు. ఇందుకు అధికారులు ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

## 14.8 కేజీల గంజాయితో ముగ్గురు అరెస్టు

**పలాస, మార్చి 25(వార్త) :** 14.8 కేజీల గంజాయి, 74 వేల రూపాయల నగదు స్వాధీనం, ముగ్గురు అరెస్ట్ చేసినట్లే జి ఆర్ పి ఎస్ ఐ ఎస్ కే షరీఫ్ వెల్లడించారు. మంగళవారం పలాస గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో విజయవాడ రైల్వే జిల్లాలో విశాఖపట్నం డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ పి రామచంద్రరావు సూచనలు ప్రకారం విశాఖపట్నం జి ఆర్ పి లైన్స్ ఇన్స్పె క్టర్ ఏ.రవి కుమార్ ఆద్వర్యం లో పలాస జి ఆర్ పి ఎస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.కె .షరీఫ్, వారి సిబ్బంది ఆర్ హెచ్ సి డి హరినాథ్, ఆర్ పి సి ఎస్ ఎం సంతోష్ కుమార్,టి తులసి, బి దేవేంద్రనాథ్, ఎస్ జీవరత్నం తో కలిసి పలాస రైల్వే స్టేషన్ పరిధిలో ట్రైన్ లలో, ప్లాట్ఫారంలలో ముమ్మర తనికీలు చేస్తుండగా తమిళనాడు రాష్ట్రం కు చెందిన త్యాగు, విఘ్నేష్, అజిత్ అను ముగ్గురు వ్యక్తులను పర్లాకిమిడి నుండి పలాస రైల్వే స్టేషన్ మీదుగా తమిళనాడు రాష్ట్రం లో అక్రమముగా గంజాయి తరలించుటకు పలాస రైల్వే స్టేషన్ నందు రైలులో ప్రయాణించుటకు కొత్త ఫుటోవర్ బ్రిడ్జ్ చివర రైల్వే స్టేషన్ లోపల వేచి ఉండగా, వారి ముగ్గురిని అదుపులోకి తీసుకొని, వారి నుండి రూ.74,000/- విలువగల 14.8 కేజీల గంజాయి ని సీజ్ చేసి, అనంతరం ముగ్గురిని అరెస్ట్ చేసి, రిమాండ్ కి పంపుతున్నట్లు, సదరు మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ముఠాలను వెలికితీయడంలో విశాఖపట్నం రైల్వే లైన్స్ ఇన్స్పెక్టర్ ఉత్తర్వులు మేరకు పలాస గవర్నమెంట్ రైల్వే పోలీస్ వారు ప్రత్యేక టీంల సహాయంతో నిఘా వర్గాలను ఏర్పా టు చేసి పలాస, శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్ల పరిధిలో తనిఖీలు ముమ్మరముగా చేస్తున్నట్లు తెలియజేశారు.

## ఎంఎస్ఎంఈలపై 27న అవగాహన సదస్సు

**-పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్**

**శ్రీకాకుళం, మార్చి 25(వార్త):** జిల్లాలోని సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కోసం మేధో సంపత్తి హక్కులపై అవగాహన కార్యక్రమం ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ఎచ్చెర్ల అంబేద్కర్ యూనివర్సిటీలో నిర్వహించనున్నట్లు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ బ్యాంకు సహాయంతో రాంప్ పథకం కింద ఏపీఎంఎస్ఎంఈ స్పాన్సర్ చేసిన ఈ కార్యక్రమాన్ని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఎంఎస్ఎంఈ జిల్లా పరిశ్రమల కేంద్రం సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ఎంఎస్ఎంఈ లకు మేధో సంపత్తి హక్కుల ప్రాముఖ్యతను వివరించడం, పేటెంట్లు, ట్రేడ్ మార్క్‌లు, కాపీరైట్లు, డిజైన్ల గురించి అవగాహన కల్పించడం, ఐపీఆర్ ను ఎలా పొందాలి, నిర్వహించాలి అనే దానిపై మార్గదర్శకత్వం అందించడం, ఐపీఆర్ ద్వారా వ్యాపారాలను ఎలా రక్షించుకోవాలి, వృద్ధి చేసుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేధో సంపత్తి హక్కుల పరిచయం, ప్రాముఖ్యత, పేటెంట్లు, ట్రేడ్ మార్క్‌లు, కాపీరైట్లు, డిజైన్ల గురించి వివరణ, ఐపీఆర్ ను ఎలా పొందాలి, నమోదు చేసుకోవాలి, ఐపీఆర్ ఉల్లంఘనలను ఎలా నివారించాలి, పరిష్కరించాలి, ఎంఎస్ఎంఈ లకు ఐపీఆర్ ద్వారా లభించే ప్రయోజనాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఎంఎస్ఎంఈ యజమానులు, ఉద్యోగులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, పరిశోధకులు ఈ కార్యక్రమానికి ఉచితంగా హాజరు కావచ్చని ముందుగా రిజిస్ట్రేషన్ తప్పనిసరని, రిజిస్ట్రేషన్ కోసం డాక్టర్ గడ్డం సుదర్శన్ (9494959108) ని సంప్రదించవచ్చని ఆయన సూచించారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546